

# పట్టాని కట్టా... గొట్టా...

**పులిచెర్ల సుబ్బారావు**

ఎండ కాలుతోంది. గాలి వెచ్చగా వీస్తోంది.

పొలం ప్రక్కన కుంట వొడ్డున చెట్టు నీడన్నే కూచుని కొరివికారం కలుపుకుని అన్నం తింటున్నాడు నరసయ్య పచ్చడన్నం పూర్తికాగానే అతని దోసిట్లో మజ్జిగన్నం పొయ్యడానికి సిద్ధంగా కూచునివుంది అతని భార్య.

తెల్లారగట్ట నుంచి పొలం దున్నుతూ ఉంటే ఇప్పటికి సగం పొలం కూడా కాలేదు. దున్నడం అంటే పైపైన దున్నడమా ఏమిటి ? భూమి పెల్లగిలి రావలసిందే. గడ్డ ఎక్కడికక్కడ పగిలి పొడిపొడి కావలసిందే. బళ్ళకొద్దీ తోలిన ఎరువు కడకంటా కలిసిపోవలసిందే.

పొలం విరగబండాలి. కవులు పోను తన ఇల్లు ఏడాది పొడవునా గడవాలి.

పొలంవైపు చూస్తుంటే తింటున్న కొరివి కారం మరీమరీ రుచిస్తోంది నరసయ్యకి. పొలం అంటే పొలమా ! మొనగాడి పొలం ! ఇరవై ఏళ్ళ నుంచి తన నాగలి కింద నలిగి అంకెకి వచ్చింది. అసలు ఎవరిదైతేనేం ? ఇన్నాళ్ళూ ఇది . తన చెమటతోనే తడిసి పదునవుతూ వచ్చింది.

కుంటలో నీళ్ళు ముంతతో తీసుకుతాగి మజ్జిగన్నం కోసం దోసిలి పట్టాడు నరసయ్య ఇంతలో పక్కపొలం గట్టుమీదుగా వెంకట్రామయ్యా, అతని కొడుకు సత్యం రావడం కనిపించింది. మాసిపోయిన గడ్డం, పీక్కుపోయిన దవడలతో చిక్కి సగమైన వెంకట్రామయ్య ఎగశ్వాసతో అవస్థ పడుతూనే ఇంకా దున్నడం మొదలెట్టని తన పొలంవైపే చూస్తూ నిదానంగా నడుస్తున్నాడు తండ్రి నిదానానికి ముఖంలో తీవ్రమైన విసుగ కనబరుస్తూ వస్తున్నాడు సత్యం.

"రా బావా అన్నం తిందువుగాని" అన్నాడు నరసయ్య.

వాళ్ళిద్దరిదీ ఒకే కులం కాకపోయినా ఆప్యాయత అలాంటిది.

"తినే వొచ్చానోయ్" ఉస్సురంటూ చెట్టు నీడన కూలబడ్డాడు వెంకట్రామయ్య. క్షయవ్యాధి లక్షణాలు అతని మొఖాన్నే కొట్టొచ్చినట్టు కనబడుతున్నాయి. సత్యం మాత్రం అలాగే నించున్నాడు.

"వొంటో ఎట్టాగుంది బావా ?" అని పరామర్శించి జవాబు కోసం ఎదురుచూడకుండా సత్యంవైపు తిరిగి "ఏదో పెద్దాస్పత్రిలో చేరుస్తానంటివిగా అల్లుడూ ?" అన్నాడు నరసయ్య.

"మంగళగిరి శానిటోరియమ్‌లో చేరుస్తున్నాను మావా ! ఏదీ రమ్మంటే వొస్తేనా ? ఎంతసేపూ పొలమో పొలమో అంటాడు. ఈ జావాబెత్తేడు పొలం మునిగిపోతుందని వాపోతాడు. నువ్వు చెప్పు మావా ! ఒక ఏడాదిపాటు కవులుకిస్తే కొంప మునిగిపోతుందా ?" అన్నాడు సత్యం చాలా విసుగుదల కనబరుస్తూ.

"అవునన్నా ! వొంటికంటే ఎక్కువా ఈ పొలమూ పుట్టా ? ఎంటనే పోయి ఆస్పత్రిలో చేరు" అంది నరసయ్య భార్య.

"చేస్తా చేస్తావున్న పొలం వొదిలిపోవాలంటే ఎవురికైనా కష్టమేలేవే !" అన్నాడు నరసయ్య. దోసిట్లో పోసిన మజ్జిగన్నం కాస్తా తాగేసి కుంటలో నీళ్ళు తాగి మూతీ, మీసాలు తుడుచుకున్నాడు. తరవాత వెంకట్రామయ్య సరసనే కూచుని చుట్ట చుట్టడం మొదలెట్టాడు.

"ఎన్నాళ్ళూ ? ఒక్క ఏడాదేగా ! ఈలోగా రోగం నయమై తిరిగి వొస్తానే ఉండె !" అంది నరసయ్య భార్య

"అదిగదమ్మా ! ఇనుముకు చెదలంటినట్టు నాకీ జబ్బొచ్చి నేను మూలపడ్డానే అనుకో అయితే మాత్రం కవులు కియ్యాలా ? ఏదో తాతలనాటి సొంత పొలం రెండెకరాలుండబట్టేగా ఇన్నాళ్ళూ సంసారం లాక్కొచ్చాను. అట్టాగే ఈ వొక్క ఏడూ నేను ఆస్పత్రిలో ఉన్నా ఎగసాయం చేస్తే ఏం ?' కొడుకువైపు చూడకుండా కడుపులో ఉన్న బాధంతా వెళ్ళగక్కాడు వెంకట్రామయ్య.

"ఇదీ వరస. మాటకొస్తే నన్ను వ్యవసాయం చెయ్యమంటాడు మావా ! ఉద్యోగం చేసేవాణ్ణి నాకెట్టా కుదురుతుంది చెప్పు. పొద్దున లేచి సైకిల్ తొక్కుకుంటూ గుంటూరు వెళ్ళి సాయంత్రందాకా ఆఫీసులో వుండి మళ్ళీ వూరు చేరుకునేసరికే పొద్దుపోతావుంది" అన్నాడు సత్యం

తండ్రీ కొడుకుల వివాదం వింటూ చుట్ట ముట్టించాడు నరసయ్య.

"ఈ భూదేవిని వొదిలిపోవాలంటే ఎంత కష్టమో మట్టి పిసుక్కుని బతికే మాకు తెలుసల్లుడా ! నేను జూడు ఇది కవులు పొలమే అయినా రోజుకు రెండుసార్లయినా చేను చూడకపోతే నా పాణం కొట్టుకులాడతావుంటది" అంటూ తన పొలంవేపు బంగారపు గనిని చూపినట్టు ఆప్యాయంగా చూశాడు.

కాస్సేపు నిశ్శబ్దం ఆవరించింది. ఆ చెట్టు నీడన్నే మరో ప్రక్క గడ్డి మేస్తున్న ఎడ్ల మెడల్లో గంటలు అడపాదడపా చప్పుడు చేస్తున్నాయి. ఆ చప్పుడు మరో ఏడాదిపాటు వినబడదుగదా అనే ఆలోచన రాగానే వెంకట్రామయ్య మనస్సు ఏదోలా అయిపోయింది.

"ఎట్టాగో ఓపికపట్టు బావా ! నీకేం నీ కొడుకు గుమాస్తా ఉజ్జోగం చేస్తున్నాడు. సొం

పొలం వుంది. కాకపోతే ఒక్క ఏడాది కళ్ళు మూసుకుంటే అయిపోయె!'' అన్నాడు నరసయ్య.

వెంకట్రామయ్య ఏమీ మాట్లాడకుండా నిట్టూర్చాడు.

''ఇంతకీ మన తిరపతయ్యకేగా కవులు కిచ్చింది!'' అంది నరసయ్య భార్య.

''అవును. పత్రం రాసివ్వడం కూడ అయిపోయింది'' అన్నాడు సత్యం ఖండించినట్లు. అతనికీ మట్టి వాతావరణం నుంచి ఎంత త్వరగా బయటపడదామా అని వుంది.

''పత్త్రం రయడం కూడా అయిపోయిందీ! ఇకనేం? రేపట్నుంచి దున్నుకుంటాడు. ఫరవాలేదులే బావా! తిరపతి మావాడేగా! వాడికింకా సొంత పొలమూ, కౌలుపొలమూ కూడా ఉంది. మన చేను గూడా బాగా ఎరువుపెట్టి చేసుకుంటాడులే. నువ్వు ఊరకే దిగులు పెట్టుకోమాక. వచ్చేయేడు మళ్ళీ ఈనాటికి నువ్వు అరక దున్నుతా వుంటావు'' వెంకట్రామయ్య మనస్సు కుదుట పరచడానికి ఏదో చెప్పాడు నరసయ్య.

ఎవరెన్ని చెప్పినా వెంకట్రామయ్య మనస్సు కుదుటపడనేలేదు. మట్టిగడ్డ చేతబట్టి నిమురుతూ ఉండిపోయాడు. నులివెచ్చని కన్నీటి చుక్కలు ఆ బెడ్డలో కలిసి అడాపొడా కానరాకుండా పోయాయి.

*   *   *

ఏడాది గిర్రున తిరిగొచ్చింది.

1980 జూలై 1వ తేదీ.

తెలుగు రైతుల చరిత్రలో సువర్ణాక్షరాలతో రాయదగిన తేదీ.

ఆ రోజు ఉదయం మబ్బులు కమ్మడంవల్ల సూర్యుడు తన సువర్ణకాంతులు వెదజల్లడంలేదు.

ఇప్పుడు కుంట గట్టున ఎవరూ లేరు.

గట్టుకు ఇటూ అటూ ఉన్న పొలాల్లో చాలా మంది జనం దిగివున్నారు. పెద్దపెట్టున అరపులు, ఏడుపులు, తిట్లు, శాపనార్థాలూ వినబడుతున్నాయి.

వెంకట్రామయ్య, సత్యం తమ పొలంలో నిలదొక్కుకోవాలని ప్రయత్నిస్తున్నారు. ఇప్పుడు వెంకట్రామయ్య బాగా తేలాడు. శానిటోరియమ్ నుంచి తిరిగొచ్చికూడా మూడు నెలలైంది. పొలం కోసం ఆవురావురు మంటున్నాడతడు.

''తిరపతయ్యా! ఇది నీకు న్యాయం కాదు. ఏడాది తీరిపోయింది. అనుకున్న ప్రకారం నా పొలం నాకిచ్చెయ్యి. ఈ పొలం లేకపోతే నేను బతకలేను'' అన్నాడు వెంకట్రామయ్య. అతని స్వరం కంపిస్తూ వుంది.

తిరపతయ్య నిబ్బరంగా వున్నాడు. అతని వెనక ముగ్గురు కొడుకులూ కర్రలు చేతబట్టి నించుని వున్నారు.

జేబులోంచి పత్రం తీశాడు తిరపతయ్య.

''ఇదిగో, ఈ పత్రం స్వయంగా నీ కొడుకు రాసిచ్చాడు. దీనిమీద నీ వేలిముద్ర ఉంది. నువ్వు నాకు పొలం కవుల కిచ్చినట్లు దీంటో రాసివుంది'' అన్నాడు ధీమాగా.

''అవును. రాసిచ్చినమాట నిజమే. అందుకే ఈ ఏడాది అంతా కవులు చేశావుగా. ఇక నా పొలం నాకిచ్చెయ్యి.''

తిరపతయ్య నవ్వాడు —

''ఆట్టా వున్నావుగాని నువ్వు దేవాంతకుడివి వెంకట్రామయ్యా! కవుల్దారీ చట్టం ఏమీ తెలియనట్టే మాట్టాడుతున్నావే! ఈ రోజునుంచి ఈ భూమి నాది.'' అన్నాడు మీసం సరిచేసుకుంటూ.

వెంకటరామయ్య నోట మాట రాలేదు.

''నీదా!?'' అన్నాడు సత్యం ఎలాగో తేరుకుని.

''అవును. మాదే. ఇకనుంచి మీరు ఈ గట్టు చాయలకుగూడా రాకూడదు. కాకపోతే పంటలో నాలుగో వొంతు మీకు ఏటేటా ఇస్తావుంటాం. పంట పండకపోతే అదీ లేదు. మీరు అమ్ముకు పోవాలన్నా చవగ్గా మాకే అమ్మాలి. ఇదీ కవుల్దారీ చట్టం'' అన్నాడు తిరపతయ్య పెద్దకొడుకు తన న్యూస్‌పేపరు పరిజ్ఞానం వెల్లడిస్తూ.

రెండో కొడుకు ఏమీ మాట్లాడకుండా కండలు ప్రదర్శిస్తూ పొన్నువేసిన కర్రవాటం చూసుకుంటూ నించున్నాడు.

''భూస్వాముల పెత్తనం ఇక చెల్లదు. దున్నేవాడిదే భూమి'' అన్నాడు చిన్నకొడుకు గాబర్డిన్ పాంటు సరిచేసుకుంటూ. అతగాడు పట్నంలో చదువుతున్నాడు. చాలా అభ్యుదయ భావాలు కలిగి విద్యార్థి ఉద్యమాల్లోనూ, ప్రజా ఉద్యమాల్లోనూ పాల్గొంటూ ఉంటాడు.

వెంకట్రామయ్య ఒక్క ఉదుటున వచ్చి తిరపతయ్య చేతులు పట్టుకున్నాడు.

''తిరపతయ్యా! చిన్నప్పటేనుంచి అన్నదమ్ముల్లా ఉన్నాం. మా పొట్ట కొట్టొద్దు. మాకున్నది ఈ రెండకరాల నేల మాత్రమే. పదెకరాల సొంత పొలమూ, ఇరవై ఎకరాల కవులు పొలమూ చేసుకుంటున్నావు. నా ఒక్కడి పొలమూ వొదిలేస్తే నీకు పొయ్యేది ఏమీలేదు. నీ కాళ్ళు పట్టుకుంటా. మమ్మల్ని పకుర్ని చెయ్యొద్దు'' అని దీనంగా బతిమాలసాగాడు.

''ఏహె పో'' అంటూ విదిలించుకున్నాడు తిరపతయ్య. ''నీ బీదరుపులు నాదగ్గర కాదు. నీకేం? నీ కొడుకు గుమాస్తా ఉజ్జోగం చేస్తున్నాడు.''

''మీ అగ్రవర్ణాలవాళ్ళ పెత్తనం ఇంక చెల్లదు. ఉద్యోగాలూ మీవే పొలాలూ మీవేనా?'' అంటూ విరుచుకుపడ్డాడు అభ్యుదయ భావాలు పొంగిపొర్లే తిరపతయ్య చిన్నబ్బాయి.

సత్యంలో ఉడుకురక్తం ఉప్పొంగింది.

''ఒక్క ఏడాది కవులు చేసినంతమాత్రాన్న పొలం మీదయిపోతుందా? కోర్టూ, గవర్నమెంటూ అంత గుడ్డిదా?''

తిరపతయ్య పుత్రులంతా బిగ్గరగా నవ్వారు.

''పోపో. దిక్కున్నచోట చెప్పుకో పో.''

''సరే. చూస్తాన్.''

''ఏంట్రా గొప్పేం, నువ్వు చూసేది? చూద్దువుగాని రా'' కర్రలు తిరగేసి ముందడుగు వేశారు తిరపతయ్య కొడుకులు.

తిరపతయ్య గుడ్లురిమేశాడు. తండ్రీకొడుకుల వైపు తిరిగి ''ఒరేయ్! మీరిద్దరూ ముందు నా పొలం దాటిపోతారా లేదా?'' అంటూ భీకరంగా ప్రశ్నించాడు.

''ఇది నా పొలం. ఎప్పటికీ నా పొలమే. నేను బతికినా చచ్చినా ఈ పొలంలోనే'' అన్నాడు వెంకట్రామయ్య దృఢంగా.

''సరే. ఇక్కడే చావు'' అంటూ అతన్ని ఓ తోపు తోశాడు తిరపతయ్య.

ఇంతలో ''ఆగండి ఆగండి'' అంటూ గట్టు మీద వున్న మునసబు పరుగు పరుగున వొచ్చాడు.

కిందపడి వొళ్ళంతా మట్టికొట్టుకున్నా లెక్క చెయ్యకుండా వెంకట్రామయ్య లేచి నిలబడి మునసబుగారి చేతులు పట్టుకున్నాడు.

''బాబ్బాబు! మీరైనా న్యాయం చెప్పండి. జబ్బునపడి ఏడాదిపాటు కవులు కిచ్చినందుగ్గాను ఈ పొలం తనదేనంటన్నాడు తిరపతయ్య. మా తాత, మా అయ్య, నేను ఈ కాస్త పొలాన్నీ నమ్ముకుని రెక్కలుముక్కలు చేసుకుని బతికాం. ఇప్పుడేదో చట్టం వొచ్చిందని ఇది కాస్తా లాక్కుంటే నాగతేంకాను? నా బిడ్డల గతేంగాను?'' అన్నాడు వెంకట్రామయ్య దీనంగా.

''అంతా విన్నాను వెంకట్రామయ్యా! ఏం చేస్తాం, నీ దురదృష్టం! పైగా పత్రం రాసిస్తివి తెలివితక్కువగా.''

''మూజువాణీ అయినా చెల్లుతుందండోయ్ మునసబుగారూ!'' అన్నాడు తిరపతయ్య పెద్ద కొడుకు వెటకారంగా.

''ఇప్పుడేమనుకున్నా ఏమీ లాభం లేదు వెంకట్రామయ్యా! ఏటేటా వాళ్ళు దయదలచి ఇచ్చినంత పుచ్చుకోవడమే ఇక మిగిలింది'' అన్నాడు మునసబు.

''ముందు వాళ్ళను మర్యాదగా పొలం నుంచి కదలమని చెప్పండి మునసబుగారూ!'' అన్నాడు తిరపతయ్య మీసం దువ్వుతూ.

''వెళ్దాం రా వెంకట్రామయ్యా!'' అన్నాడు మునసబు కష్టమ్మీద.

''నా పొలం నుంచి నేను వెళ్ళిపోవాలా? లేదు. నేను వెళ్ళను. ఇక్కణ్ణించి ఛస్తే కదలను. ఈ భూదేవి నా తల్లి. ఇన్నాళ్ళూ అన్నం పెట్టిన తల్లి...నన్ను ఈ మట్టిలోనే పూడ్చిపెట్టెయ్యండి... అమ్మా ... నిన్నొదిలి బతకలేను తల్లీ'' అంటూ ఉన్నపాటున పొలాన్ని కౌగిలించుకుని బావురుమని ఏడవటం మొదలెట్టాడు వెంకట్రామయ్య.

మునసబు కళ్ళలో నీళ్ళు తిరిగాయి.

తిరపతయ్యా, అతని కొడుకులూ నవ్వసాగారు. ఏం చెయ్యాలో తోచక సత్యం అలాగే నించుండిపోయాడు.

సరిగ్గా అదే సమయంలో పక్కపొలంలో అంత మోతాదులోనే అరుపులు వినిపిస్తున్నాయి.

ఆ పొలం కామందు కనకయ్యగారే సాక్షాత్తూ చేలో నిలబడి వున్నారు. పొలం దున్నడానికి ట్రాక్టరూ, దానికెదురుగ్గా నరసయ్య నాగలీ మోహరించివున్నాయి. కనకయ్యగారి చుట్టూ మంది మార్బలమూ కొలిచి వున్నారు. కరణంగారు కూడ ఓ పక్క నక్కి ఉన్నారు.

కనకయ్యగారంటే సామాన్యులు కారు. చుట్టు పట్ల నాలుగు గ్రామాలకి పెద్ద భూస్వామి. పిల్లా మేకా పేరిట రాసివున్న పొలం వందెకరాల దాకా ఎక్కడెక్కడో ఉంది. టౌన్‌లో పెద్దపెద్ద

# ప్రశ్నావళి

-కె. రామలక్ష్మి

ఆర్. బి. ఎస్. — గుడివాడ

పైస్థాయినుంచి దిగజారడం, లేదా క్రింద నుంచి పైకెగ్రాకడం — మనిషికి ఏది గొప్ప?

★ కిందనుంచి పైస్థానానికి నెమ్మదిగా వెడితే — కాస్త విశ్రాంతిగా కూర్చుంటాడక్కడ. అలా కాక ముందే పై మెట్టెక్కి కూర్చుంటే — యిష్టం లేనివాడెవడో కిందికి తోస్తారు!

జి. ఎస్. కె. — మద్రాసు

నేను, మా బంధువుల అబ్బాయి గాఢంగా ప్రేమించుకున్నాం. కాని నా తల్లితండ్రులకు అతని కుటుంబం మంచిదికాదని అభిప్రాయం.

★ కుటుంబానికి కుర్రవాని బాధ్యత ఏముంటుందని? మంచి చదువు సంస్కారం వుండి ఉద్యోగం వుండి భార్యను పోషించకల స్తోమతు వుంటే — చేసుకోడమే — మంచి చెడు — మన దృక్పథంలో కూడా వుంటుంది. కొందరు యిష్టం లేకపోతే తక్షణం దాన్ని చెడు అనేస్తారు!

ఎ. ఎస్. ఆర్. కె. — ఏలూరు

నా హృదయదేవత^ నిలుస్తానని, నా యింటికి వెలుగుగా వెలుగాతానని ఎన్నో బాసలు చేసిన నా జ్యోతి నన్ను నా బీదరికాన్ని హేళనచేసి, ధనవంతుణ్ణి పెళ్లాడి వెళ్లిపోయింది.

★ శుభం. సినిమాలోలాగా వెళ్లి 'సుఖంగా బ్రతుకని' చెప్పక—గ్రీటింగు పంపిస్తే సరిపోతుంది. జ్యోతి కాస్త జ్వాలగా మారి మీ పొయ్యి ఎన్నాళ్లని రాజేస్తాను, అనుకునివుంటుంది —తప్పు పట్టకండి.

జె. సిహెచ్. — కావేరమ్మపేట

ధనము వున్నప్పుడు అంతా ప్రేమ కనపరచి చేరతారు బంధువులు. అది పోతే ఎవరూ కనబడరు.

★ అదే లోకధర్మం. డబ్బుల్లేని నీ దగ్గరకి ఏం బావుకుందుకని రావాలి ?!

ఎస్. డి. — హైదరాబాదు

స్త్రీ రచయిత లందరికీ రచయిత్రుల సంఘం అని ఏర్పడింది. పురుషులు చాలామందే రచిస్తున్నారు. వారు సంఘం పెట్టుకోలేదేం? స్త్రీ పురుష రచయితలందరూ కలిసి ఒకే సంఘంగా ఏర్పడిన బాగుండదా?

★ బాగుంటుంది. కాని చూడ్డంలేదా అన్ని రంగాలలో స్త్రీలకిస్తున్న ప్రాతినిధ్యం? రాజకీయ రంగంలో కూడా — రచనా రంగంలోలాగే స్త్రీ ప్రాతినిధ్యానికి — విలువ అంతంత మాత్రంగానే యిస్తున్నారు. తమ కిష్టమైనవారికే ఎమ్. ఎల్. సి. పదవో అంటకట్టి — అలా అడ్డదారిన మంత్రిత్వాలు అంటకడుతున్నారు. అలాగే రచయితల సంఘాలలో కూడా స్త్రీ రచయిత్రులకి ప్రాతినిధ్యం — దయా ధర్మభిక్షగా మాత్రమే యివ్వడం జరుగుతూంది. 'ఆడ రిప్రజెంటేషన్' కోసం అన్నట్టు — సభలూ సమావేశాలలో ఒక స్త్రీని వేస్తున్నారేగాని రచయితగా గుర్తించి కాదు. రచయిత్రులంతా అప్పుడప్పుడు కలుసుకోడానికి, వూహాలు ఉద్దేశ్యాలు కలబోసుకోడానికి రచయిత్రుల సంఘం అవసరం అయింది. ఇదీ రాష్ట్ర అకాడమీ ముద్దుబిడ్డగా తయారైపోయింది ప్రస్తుతం—అంటే ఉపయోగం పోయి అలంకారప్రాయమైపోయింది. ఉత్తరాదిన 'లేఖినిసంఘ్'లాగా — దక్షిణ భారత స్త్రీ రచయిత్రులంతా ఏకమై — ఒకే సంఘంగా ఏర్పడితే ఎంతైనా బాగుంటుంది. అప్పుడే — సాహితీ రంగంలో వారు గుర్తింపు కోసం పాటుపడవచ్చు. 'తమ పత్రికల ప్రాచుర్యానికి రచయిత్రి పేరూ, తాము ఆడిపోసుకుందుకు రచయిత్రుల రచనలూ' వాడుకోవడం తగ్గుతుంది.

---

## చట్టాని కటూ ఇటూ

కాంట్రాక్టులన్నీ వారివే. పెద్దకొడుకు పెద్ద పోలీసు అధికారి. చిన్నకొడుకు సమితి ప్రెసిడెంట్. అల్లుడు కమర్షియల్ టాక్సు ఆఫీసరు. ఎంతటి ఎం.ఎల్.ఏ. గాని, యం.పి. గాని, మంత్రిగాని కనకయ్య మాట కాదనలేరు. అంతటివారు స్వయంగా పొలంలో దిగితే నరసయ్య నోటికిపోడూ?

"ఇన్నేళ్ళనించీ తమ కాళ్ళదగ్గర బతుకుతున్నాం. ఇరవయ్యేళ్ళనుంచీ ఈ పొలాన్నే నమ్ముకున్నాం. ఇప్పుడు పొమ్మంటే దిక్కులేని పక్షులమైపోతాం బాబయ్యా! కనికరించండి. తమ పాదాలు పట్టుకుంటా" అంటూ వంగి కనకయ్య కాళ్ళు తాకబోయాడు నరసయ్య.

నరసయ్య భార్య కూడా అంత దీనంగానూ నిలబడివుంది.

నరసయ్య చేతులు తన గ్లాస్కోపంచెను తాకకుండా వెనక్కి జరిగాడు కనకయ్య. అయినా ప్రశాంతంగా అనునయంగా పలికాడు.

"చూడు నరసయ్యా! నీ దగ్గర దాచేదేమీ లేదు. ఈ కవుల్దారీ చట్టమొకటి వొచ్చిందిగా! అందుకని ఎందుకైనా మంచిదని కవులు పొలాలన్నీ స్వాధీనం చేసుకుంటున్నాను. అలాగే ఈ పొలమూనూ. నువ్వెంత ఏడ్చినా లాభంలేదు. వెళ్ళి ఎక్కడైనా వేరే పొలం చూసుకో."

"ఇరవయ్యేళ్ళనించి చేస్తున్న పొలాన్నే తమరు లాక్కుంటున్నారు. ఇంకెవరిస్తారు బాబూ?"

"ఏమో! ఎవరికర్మ కెవరు బాధ్యులు?... అరేయ్! కానివ్వండ్రా! ట్రాక్టర్ స్టార్ట్ చెయ్యండి" అంటూ పురమాయించాడు కనకయ్య.

పరుగున ట్రాక్టరుకు అడ్డం వచ్చాడు నరసయ్య.

"ఈ తల్లి లేకుండా నేను బతకలేను. నా పీనిగమీదగా పోనియ్యండి మీ ట్రాక్టరు!"

కనకయ్య కళ్ళెర్రజేశాడు.

"పీణ్ణి పీడి అరకనీ లాక్కువెళ్ళి గట్టు అవతల విసిరేసి రండి" అని ఆజ్ఞాపించాడు.

ఇద్దరు బలిష్ఠులు నరసయ్యను అమాంతం ఎత్తుకున్నారు.

నరసయ్య భార్య లబోదిబోమంది.

నరసయ్య లబలబలాడుతూ కరణాన్ని చూస్తూ "కర్ణంగారూ! తమరైనా న్యాయం చెప్పండి బాబోయ్!" అని కేకలుపెట్టాడు.

దాంతో అగ్గిమీద గుగ్గిలంలా మండిపడ్డాడు కనకయ్య.

"ఎవడ్రా ఈ వూళ్ళో నాకు చెప్పేవాడు? ఒరేయ్ నరిసిగా! పత్రం, మూజువాణీ, కవుల్దారీ చట్టం అని ఎక్కడైనా కూశావో, విన్నా, నీకు వత్తాసు పలికినవాణ్ణి తెచ్చి ఈ పొలంలోనే నిలువునా పాతేయిస్తాను. జాగ్రత్త."

కనకయ్య కంఠస్వరం తీవ్రతకు బెదిరి మట్టిసట్ల చెట్లమీది పక్షులు పారిపోయాయి.

కనకయ్య భటులు నరసయ్యనూ, అతని అరకనూ అమాంతం గట్టు అవతల కుదేసి అక్కడే నించున్నారు.

నరసయ్యా, అతని భార్యా నెత్తీ నోరూ కొట్టుకున్నారు.

"పొలం పోయింది... నా తల్లి పోయింది. నేనెట్టా బతికేదిరా బాబోయ్!" అని ఏడుస్తూ పొలం మట్టి నెత్తిన చల్లుకోసాగాడు నరసయ్య.

కరణం నెమ్మదిగా అతన్ని సమీపించాడు.

"నరసయ్యా!"

"అయ్యా! కర్ణంగారూ! ఇంత అన్యాయం జరుగుతావుంటే చూస్తూ ఊరుకున్నారా బాబూ! రేత్రింబగుళ్ళూ ఎండనకా, వాననకా, చెమటోడ్చి ఈ పొలం చేసుకున్నాను. మీకూ తెలుసుగా! ఇప్పుడు నా గతేంకాను?"

"నరసయ్యా! ఈ పొలం కవులు చేస్తున్నట్లు ఒక్క పత్రమైనా నీ దగ్గర లేకపోయె. అయినా ఉన్నా చేసేదేమిటిలే! 'బలవంతుడెవ్వడో వాడిదీ ధర' అన్నారు. కనకయ్యగారికి వ్యతిరేకంగా నీ పక్షాన సాక్ష్యం చెప్పే గుండె ఎవరికుంది ఈ ఊళ్ళో? ఊరక ఏడ్చి ఏం ప్రయోజనం చెప్పు. ఎలాగో గుండె రాయి చేసుకుని బ్రతుకుతెరువేమిటో చూసుకో."

"ఈ చట్టం వొచ్చి నా కొంపకూల్చింది బాబోయ్!" అంటూ గుండెలు బాదుకున్నాడు నరసయ్య.

"చట్టాలు ఎప్పుడూ బీదవాళ్ల కొంపల్నే కూలుస్తాయి నరసయ్యా! నువ్వు కవుల్దారువైనా బీదవాడివి కాబట్టి ఉన్న ఆధారం కాస్తా పోగొట్టుకున్నావు. మరి పొలం కామందు వెంకట్రామయ్య గతి చూడు. కవుల్దారు తిరపతయ్యకి అంగబలం, అర్థబలం ఉండబట్టి ఈ చట్టం అండ చూసుకుని వెంకట్రామయ్యను దిక్కులేనివాణ్ణి చేశాడు. అలా చూడు తన పొలం మట్టిలో దొర్లుతూ ఆవులా ఎలా అలమటించిపోతున్నాడో!"

అంత ఏడుపులోనూ దిగమింగి నరసయ్య పక్క పొలంవేపు దృష్టి సారించాడు.

పొలం సాళ్ళలో పొర్లాడుతూ, కంటా మట్టిని ఆప్యాయంగా పులుముకుంటూ కన్నీటితో చేను తడుపుతున్న వెంకట్రామయ్య కనిపించగానే అతని దుఃఖం ద్విగుణీకృతం అయింది.

"బావా!" అని ఆక్రోశిస్తూ ఆవేపుగా పరుగుతీశాడు నరసయ్య.